

# జీవితం వెక్కిరిస్తే

"అమ్మ మనిషి కాదు!"... ఈ మాట అన్నది ఎవరో కాదు యూనివర్సిటీ డిగ్రీ తెచ్చుకున్న ఆమె మూడవ కొడుకు! ఆ మాట ఆమె హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది... అదే కొడుకు నాలుగు రోజుల క్రితం వాడి బాణాల్లా గురి చూసి వేసిన గుళ్ళలా, గుండెల్లో పేల్చిన మాటల మంటలు ఇంకా చల్లారనే లేదు...తాను రాసిన ఉత్తరం తప్పా? "అందులో తప్పేమున్నది" అని ప్రశ్నించుకుంటున్నది తనను తాను అనసూయ.

ఏమని రాసింది ఉత్తరం? "పరీక్షలయి ఆ కాలేజినుంచి తనకు రావల్సిన కాయితాలన్నీ వచ్చేశాక కూడా ఆ ఊరులో వాడు ఉండాల్సిన పనేమిటి? వాడి స్నేహాలెటువంటివి? నువ్వేమన్నా పట్టించుకుంటున్నావా? వెంటనే పంపించెయ్" అని వాడి అన్నకు రాసింది ఉత్తరం.

# కావిలిపాటి విజయలక్ష్మి

తుఫానులా వచ్చాడు. రాళ్ళ వర్షం కురిపించేడు! అప్పుడు ఆ మాటలు విన్న తన మానసిక స్థితి వర్ణనాతీతం...

తను ఒక్కటే జవాబిచ్చింది. "చెడు సహవాసాలవలన నీ జీవితం పతనమవుతుందేమో అని తల్లిగా భయపడి అలా రాశాను" అని—

ఆ పాతిక దాటిన యువకుడు ఇంకా చాలా అన్నాడు, ప్రశ్నలువేశాడు. "పోనీ చిన్నవాడు అనుభవం తక్కువ-అనేశాడు" అని ఎంత సరిపెట్టుకుందామన్నా మనస్సు లొంగలేదు. ఆ రాత్రంతా నిద్రపట్టక బి.పి. పెరిగిపోయింది.

ఆమె భర్త భుజంగరావు కొడుకు అనే మాటలన్నీ వింటూ చుట్ట పొగ గాలిలోకి గుప్పు గుప్పున వదులుతూ ఆనందిస్తున్నాడు.

అతను "తల్లిని అలా అనకూడదు" అని కొడుకుని మందలించనందుకు ఉడుకుమోత్తనమొచ్చింది అనసూయకు.

"వాడు అన్నిమాటలంటూంటే ఊరుకుంటారేం?" రుద్ధ స్వరంతో ప్రశ్నించింది.

"వాడు ఇంత ఎదిగాడని నేననుకోలేదు. కరక్టే" అన్నాడతను.

అనసూయ అమాయకురాలు. దారుణంగా మోసపోతూ అతని మాటలు, చేతలు నమ్ముతుంది. అతను వయసులో పిల్లల్ని వాళ్ళ భవిష్యత్‌నీ, భార్యనీ, రెండేళ్ళకోసారి చొప్పున పదికాన్పులయిన ఆమె ఆరోగ్యాన్ని అస్సలు పట్టించుకోడు! అయిదారు వందలు ఇం ఖర్చులకు అనసూయ చేతిలోపడేసి, అతను పుష్కలంగా సంపాయించే డబ్బుతో జీవిత సుఖాలనుభవించేవాడు

అతని కోర్కె తీర్చలేని అనసూయ అశక్తతని అర్థం చేసుకోలేని కామాంధతతో-కన్నీరు కార్చే ఆమెను అనుభవించేవాడు...

ఆ గృహస్థ జీవిత వాస్తవికతను భరించలేని అనసూయ పత్రికా పఠనంవైపు దృష్టి మళ్ళించింది. వాస్తవ జీవితం లోంచి ఊహా లోకంలోకి పారిపోయేది. అతని ప్రవర్తనను ఏమిటిదని ప్రశ్నించే దిక్కులేని అనసూయ జీవితం అతని ఉక్కుచేతుల్లో పువ్వులా నలిగిపోయింది. నాలుగురోజులు ఆదరించి, ఆహ్వానించే దిక్కులేని ఆమె అతని పంచను కుక్కలా పడివుండేది. అతనికి ఆమెపై ప్రేమ, అనురాగం లాంటివేవీ లేవు. బలమున్నవాడు కనుక! బాధ్యత అన్నట్టు భార్యకూ, పిల్లలకూ నాలుగు మెతుకులు పారేసేవాడు. ఆమెను ఈగలా, దోమలా చూసేవాడు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడల్లా తాను లేని పిల్లల భవిష్యత్తు భయంకరంగా ఊహించి ఆ ఆలోచనకు ఆనకట్ట వేసేది.

బాల్యంలో ఆమె ముద్దూ ముచ్చట ఎరుగదు. వయసు వచ్చాక ఆకుచుట్టి అవతల పారేసినట్టు పెళ్ళిచేసిచేతులు దులుపుకున్నారు అమ్మ, అన్నా. అనసూయ తండ్రి చిన్న వయసులోనే పోయాడు. ఆమె చదువు హైస్కూలు దాకా నడవలేదు.

భర్త—అతనితోటి ఆమె జీవితం—అతను

తన కోసం అందమైన చీరలు తేవటం, తినుబండారాలు తెచ్చి తినిపించటం, అచ్చట ముచ్చటలు...ఆమె కన్న కన్నె కలలు కల్లలయ్యాయి! ఎండమావు లయ్యాయి! హేళన చేశాయి.

అతనితోటి ఆమె ఎక్కువ జీవితం ఛీత్కారాలతో, అవమానాలతో చిత్ర హింసలతో సాగిపోయింది.

పత్రికా పాఠకురాలు అనసూయ నిర్వి రామ కృషితో "రచయిత్రి" అయింది. అప్పటికి వుద్యోగరీత్యా, పిల్లల చదువుల దృష్ట్యా సంసారం మరో ఊళ్ళో వదిలి రెక్కలు దులుపుకుని స్వేచ్ఛా విహంగ మయ్యాడు, ఆమె కూడా రిలీఫ్ ఫీల య్యింది అతని వేధింపు, బాధింపు తగ్గినందుకు....

రచనా వ్యాసంగంలోనే ఆమె ఎక్కువ కాలం గడపసాగింది. డబ్బులు రావటం మొదలు పెట్టాయి. ఆ డబ్బు పిల్లల కోసం ఖర్చు చేయటంలో ఆనందించ సాగింది. రెండు, మూడు కథలు సినిమాలయ్యాయి చిన్న పెంకుటిల్లు కట్టించింది.

తన పిల్లలంతా గ్రాడ్యుయేట్లు అవ్వాలనే ఆమె తన సంసారం ఖర్చులకు చాలీ చాలని డబ్బు భర్త పంపేది పొదుపుగా వాడుతూ చదువులకి, పిల్లల అవసరాలు చూస్తూ, రచనలు చేసి డబ్బు సంపా యిస్తూ, అనసూయ చేసేది ఒక యజ్ఞం; అతను పిల్లల్ని కాలేజీ చదువులు చది వించలేనని ఖచ్చితంగా చెప్పేశాడు. అంతేకాదు "పి.డబ్ల్యు. భార్యతో సంప్ర దించి, క్లాస్ ఫోర్ ఉద్యోగంలో చేర్చు" అని సలహా ఇచ్చాడు.

ఇంటర్మీడియట్ చదివిన ఇద్దరు పిల్లల్ని డిగ్రీ కోర్సులో చేర్చాలి-ఎలా? సీటుకి డబ్బు ఎలా సంపాయించాలి? ఆలోచనలో అనసూయ వేగిపోయింది. ఆమె బాల్య మిత్రుడు ఒకడు కాలేజీ కమిటీ మెంబ రుగా ఉంటున్నాడు మరొక ఊర్లో. అతను గుర్తు వచ్చాడు-అతని ద్వారా పిల్లలకు సీట్లు వచ్చాయి. పిల్లలిద్దరు డిగ్రీ కోర్సులో చేరారు. ఆనందించింది అనసూయ. ఎంత కష్టపడయినా అత నితో ఘర్షణ పడయినా సరే పిల్లల్ని గ్రాడ్యుఏట్లను చెయ్యాలి. అది ఆమె ధ్యేయం,

ఆమె భర్త గడుసువాడు. రిటైరయి వచ్చి, ఎదిగివచ్చిన పిల్లల్ని మచ్చిక చేసుకుంటున్నాడు. బాల్యంతో వారి భవిష్యత్తు తీర్చిదిద్దటంలో నిర్లక్ష్యం చేసినా, పట్టించుకోకపోయినా, వారి

---

అతను: ఒకవేళ నేను నిన్ను కౌగలించుకున్నాననుకో.

ఆమె : నేను ఎదురు తిరిగి పోట్లాడతాను


అతను: ఒకవేళ నేను బలవంతంగా ముద్దు పెట్టుకుంటాననుకో.

ఆమె : నేను ఇంకా గట్టిగా పోట్లాడి విడిపించుకోడానికి ప్రయ త్నిస్తాను

అతను: నేను ఇంకా బలవంతంగా నిన్ను ఎత్తుకెళ్ళి......

ఆమె : అబ్బబ్బబ్బ! నేనెంతసేపు అలా పోట్లాడగలను?

---




దృష్టిలో తాను మంచివాడుగా, తల్లి బుర్రలేని గయ్యాళిగా పరిణామం రావటానికి ప్రయత్నిస్తున్నాడు.

ం ం ం

"అమ్మ మనిషి కాదు" అన్న ఈ కొడుకు మీద ఎన్ని ఆశలు పెంచుకుంది?! చిన్నపిల్లవాడిగా ఉండేప్పుడు ఐ ఏ ఎస్ ఆఫీసరని ముద్దులాడేది. సన్నగా, తెల్లగా, మెలికలా, తెలివిగా ఉండే ఆ కుర్రాడు చాలా బుద్ధిమంతుడని నమ్మింది. వాడు బి.యి చదవాలనే ఆశతో ఇంటరు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాసయ్యాడు.

ఎమర్జన్సీలో వాడి నాన్న రిటైరయి ఇంటికి వచ్చాడు అతనికి నెలకు రాబోయేది రెండువందల చిల్లర పెన్షన్. ఓ అర్ధరాత్రి మెలకువ వచ్చిన అనసూయ యాంత్రికంగా పెరటి వరండా వైపు చూసింది...

పాతబడిన తడికలతో ఇంటిపై కప్పు వైపు చూస్తూ ఏదో తీవ్రంగా ఆలోచిస్తూన్న ఈ మూడవ కొడుకు!

ఆమె ఖంగారు పడింది. "ఏం బాబూ, ఇంకా నిద్రపోలేదా?" అడిగింది వాడి తలని నిమురుతూ.

"అమ్మా! నాచదువు ఆగిపోయినట్టేనా?" వాడి ప్రశ్న.

"ఎందుకాగిపోతుంది? బియి. సీటుకి అప్లికేషన్లు పెట్టు-నాన్న రిటైరయారు కాని అమ్మ రిటైరవలేదు కదా. ఈ ఇల్లు ఎదరజాగా అన్నీ నీకు హామీ ఇస్తాను" అని అభయమిచ్చింది.

ఆ అబ్బాయి అలా బి.యి. సీటుకోసం అప్లికేషన్లు పెట్టాడు-కాని సీటురాలేదు. చదువు ఆగడానికి వీల్లేదంది అనసూయ. ఏదన్నా ఉద్యోగంలో చేరిస్తే సరిఅన్నాడామె భర్త-పై వాళ్ళిద్దరికి ఉద్యోగాలు

వచ్చేసినట్టు.
బి.కాం లో చేరాడు ఆ అబ్బాయి. విశాఖ పట్నంలో డిగ్రీ కోర్సు చదివించటం ఆ పరిస్థితుల్లో అంత తేలికయిన పని కాదు. అనసూయకు పెన్షనిచ్చేసి బెయ్యి దులుపుకుని అన్ని బాధ్యతలు దులుపుకుంటూన్న భర్త "ఈ డబ్బు ఎలా సరిపోతుందండి!" అని ఆమె ప్రశ్నిస్తే చిరాకుపడిపోయి "నన్నెలా సంపాయించమన్నావు? కావాలంటే ఇంట్లోంచి పోతాను" అని జవాబిచ్చేవాడు

అబ్బాయి చదవు ఆగకూడదు. సంసారం నడపాలి. చాకిరీ చెయ్యాలి కాయితాలు రాయాలి. కాసులు సంపాదించాలి అందులో ఓ అదృష్టం-అప్పు కావాలంటే ఇచ్చే పబ్లిషరు ఒకాయన ఆమెకు అండగా నిలిచాడు. ఆ కుర్రాడి బికాం మధ్యలో ఆగిపోవాల్సిందే! ఇంటి పరిస్థితులు అర్థం చేసుకున్న ఆ అబ్బాయి రెండవ సంవత్సరం ఎవరి సలహా తీసుకోకుండానే "షాలిమార్స్"తో మూడొందల రూపాయల జీతానికి ఉద్యోగంలోచేరాడు ఆటు-నైట్ కాలేజీ లో చదువు, ఇటు పగలు ఉద్యోగం-నలిగిపోయి, మూడవ సంవత్సరం చదువో, ఉద్యోగమో, ఏది మానెయ్యాలో నిర్ణయించుకోలేని ఆ అబ్బాయి తలితండ్రుల్ని అడిగాడు సలహా "ఏది చెయ్యమన్నారు?" అని
"చదువే" అంది.
"ఉద్యోగం చెయ్యాలి" అన్నాడు టక్కున తండ్రి.
ద్వారం దగ్గర నిల్చున్న కొడుకువైపు చూసింది అనసూయ. తెల్లని రంగులో వుండే అతను ఇంకా తెల్లబడి ఎండిన గుండె ఎముకలు కన్పిస్తూ, నీటిపొర కప్పిన కనులతో తనవైపు ఆత్రంగా చూస్తున్న అతన్ని చూసిన అనసూయ హృదయం కరిగి నీరయింది....
"వీడు సంపాయిస్తే తండ్రీ, అన్నలూ తింటారా! వీడు చదువు మాని ఉద్యోగం చెయ్యాలా?" వుగ్రురాలయి పోయింది అనసూయ. ఆవేశంతో హద్దులు దాటి భర్తను తూలనాడింది.

వుద్యోగం మాని చదువులో ప్రవేశించాడతను. తండ్రికి వుద్యోగం వచ్చింది. మళ్ళీ మంచిరోజులు వచ్చాయి. బేంక్ టెస్టులు రాస్తూ వుద్యోగ ప్రయత్నాలు చేస్తూ వస్తూన్న అతన్ని ప్రోత్సహించి ఎం.కాంలో చేర్పించింది. అ-ను చదివాడు, ప్యాసయ్యాడు. సీటు ప్రయత్నం అనసూయదే!
తన కొడుకు పోస్టుగ్రాడ్యుయేట్ అని

---

ఓటి.వి ప్రొడ్యూసరు ఓ శతాధిక వృద్ధుడిని ఇంటర్వ్యూ చేస్తున్నాడు మామూలుగానే కొన్ని తెలివితక్కువ ప్రశ్నలడిగాక "మిమ్మల్ని మళ్ళీ మొదట్నుంచీ వందేళ్ళ జీవితం గడపమని దేవుడు పర్మిషనిచ్చాడనుకోండి, మరిప్పుడు చేసిన తప్పులే అప్పుడూ చేస్తారా?" అనడిగాడతను.
వృద్ధుడు ఓ క్షణం ఆలోచించి "చేస్తాను;గానీ ఈసారి ఇంకా బాగా త్వరగా మొదలు పెట్టేస్తాను—" అన్నాడు ఆశగా.

---

సంతోషిస్తూంది. అతను పెద్ద ఆఫీసరయి తనను నెత్తిన పెట్టుకుంటాడని మురిసిపోతూంది - అతనికి తనయందు గౌరవాభిమానాలున్నాయని భ్రమిస్తూంది, ఆ భ్రమలు ఇవ్వాళ తొలగిపోయాయి. ఇంకా ఈ కొడుకు తననే విధంగా నొప్పించనున్నాడో భవిష్యత్తులో...!


o o o

ఇహ రెండవ కొడుకు అతని కోసం శ్రమపడింది అనసూయ. అతను బి.ఎస్.సి., బి.ఇ.డి. టీచరు అవటానికి మూల కారణం ఆమే! అతను సహృదయుడే. అడపాదడపా తలిదండ్రులకు బట్టలు కొనేవాడు. పెళ్ళి అయితే కొనగలనో లేదో అని తల్లికి పట్టుచీర కొన్నాడు, తర్వాత అతనికి పెళ్ళి అయ్యింది. భార్యతో కాపురం పెట్టాడు.
సెలవులకు తలిదండ్రులను చూడటానికి వచ్చాడు. కొడుకు వెళ్ళేప్పుడు అతను కొన్న పట్టుచీరె నలిగితే "బాబూ. డ్రయ్‌వాషింగ్ చేయించరా. అని టౌనులో ఉన్న అతని కిచ్చింది.
"సరే" అని తీసుకు వెళ్ళాడు. మళ్ళీ వచ్చినప్పుడు చీర ఇస్తూ ఆ అబ్బాయి అన్నాడు.
"అమ్మా ఈ చీరకు ఎంతయుందనుకున్నావ్?" అని తల్లివైపు చూస్తూ.
చీర ఖరీదా? ఉతికినందుకయిన డబ్బా? ఏమిటి చెబుతాడు?-అనుకుంటూ అతని చేతిలోని చీర తీసుకుని "ఎంతయిందీ" అడిగింది.
"నాలుగు, మూడు అనుకున్నావేమిటి? ఎనిమిది వందలరూపాయలు." నొక్కి పలికాడామాట.
అతనే ఉద్దేశ్యంతో చెప్పాడోకాని అలా అన్నందుకు ఆమె మనసు నొచ్చుకుంది. ఇహ ఆ పట్టుచీర కట్టుకోకూడదనుకుంది.

---



"స్వతంత్ర భావాలుగల సదాశివరావ్ ఒకరికింద ఉద్యోగంచేయటం ఇష్టంలేక తనే సొంతంగా ఓ చిన్న పరిశ్రమను ప్రారంభించాడు. కొన్నాళ్ళ తర్వాత అతని ఫ్రెండ్ కలిపించి "ఏం గురూ! ఇప్పుడు హాయిగా ఉన్నావనుకుంటాను నీమీద అధికారం చెలాయించేవాళ్ళే లేరుకదా" అన్నాడు.
"ఆ నా మొఖంలే! ఆఫీసుకెళ్ళగానే ఆ రోజు నేనేం పనులు చేయాలో నా సెక్రటరీ చెప్తాడు. ఎకౌంట్స్ ఎలా రాయాలో ఆడిటర్లు శాసిస్తారు. నా బాలెన్స్ ఎంతుండాలీ, ఎంత బిజినెస్ చేయాలీ అనేది మా బాంక్‌వాళ్ళు నిర్దేశిస్తారు. వర్కర్స్‌తో పనెంత చేయాలీ-ఎవర్ని ఉద్యోగంలోకి తీసుకోవాలీ, ఎవర్ని రిటైర్ చేయాలీ-ఎవరికెంత జీతం ఇవ్వాలిసిందీ-మా ఫాక్టరీ యూనియన్ లీడర్లు నిర్ణయిస్తారు. ఇంటిదగ్గర నేనేం చేయాలీ ఎలా ఉండాలీ అనేది మా ఆవిడ నిర్ణయిస్తుంది ఇంక స్వాతంత్ర్యం ఏమిటి" వాపోయాడు సదాశివరావు.




చీర వుతికించిన డబ్బు తనకు లెక్క-
చెబుతాడా?! ఓసారి చదివి, ఖాళీగా ఉన్న
రోజుల్లో వాడి ఉద్యోగం కోసం ఎని
మిది వందలు లంచం పెట్టి మోసపో
యిందే; ఆ ప్రసక్తి తెచ్చి భర్త ఇప్ప
టికి దెప్పుతూంటాడే.

"ఎందుకిలా మారిపోతారు ఈ పిల్లలు."
అనుకుంటూ "ఇచ్చేస్తాలే'' అంది వుదా
సీనంగా.

"అహ. ఇవ్వమని కాదు...చెప్పాను
వూరికనే-"సర్దుకున్నాడతను.

ఆ చీర పెద్ద కూతురి కిచ్చేసింది
అనసూయ.

○ ○ ○

పెద్ద కొడుకు మూడు పదులు దాటిన
వాడు. "నువ్వు సర్వనాశనమైపోతావ్"
అన్నాడు. వాడు ఏదో అబద్ధంమీద
అబద్ధం ఆడేస్తూంటే సహించలేని అన
సూయ "అబద్ధాలాడితే సర్వ నాశనమై
పోతావ్రా'' అనకపోలేదు.

ఆమెకూ ఐదుపదులు దాటాయి. బి పి.
షుగరు కంప్లెయింట్ ఈమధ్యనే వచ్చిన
పెరాల్సిస్‌తో ఆమె శారీరకంగా, మానసి
కంగా స్వస్థతకోల్పోయింది. స్వార్థపరు
లయిపోతూన్న పిల్లలు, తాగుబోతయి
వేధించే భర్త...

పయిన నమస్కారాలు-ఇంట్లో ఛీత్కా
రాలు.

ఏమిటీ జీవితం? పెద్దకొడుకు తిరగబడ
టం, కసురుకోవటం కొత్తేమీ కాదుగాని
ఇవ్వాళ ఎంతమాట విసిరాడు.

అతన్నెలా పెంచింది! బల్లి ఉబ్బస
రోగం-వారానికి నాలుగురోజులు నిద్ర
ఉండేదికాదు. తెల్లవార్లూ బుజాన వేసుకు
తిరిగిన రోజులెన్నో! వాడికి మందు కొన
టానికి చిరాకుపడే భర్త! మందు పట్టక
పోతే వాడేమయిపోతాడోనని ఆమెదిగులు,
అతను ఆఫీసుకు భోజనంచేసి వెళ్ళాక
వాణ్ని ఎత్తుకుని విశాఖ మెయిన్‌రోడ్డు
మీద నుంచి డాక్టరు దగ్గరకు వెళ్ళే తన

నోసారి మందలించింది "తల దువ్వుకోకుండా, చీర మార్చుకోకుండా, జిడ్డు ముఖంలో పిల్లాణ్నెత్తుకు డాక్టరు దగ్గరకు వెళతావేమిటి? లేబరు స్త్రీలా కనిపిస్తావు తెలుసా రోడ్డుమీదపోయేవాళ్ళకు" అని పొరుగింటి సీత.

అనసూయ "పదకొండయితే డాక్టరు వెళ్ళిపోతారుసీతా"అంది. ఐదేళ్ళ వయసు వచ్చినా లేచి నడవలేని ఆ కొడుకుని, అతనితో అవస్థపడే తల్లినిచూసి ఇరుగు పొరుగులు జాలిపడేవారు.

తను బాధ్యతగా పెంచిందాపిల్లల్ని? పిల్లల కోసం త్యాగం చేసిందా? ఏమో - తన జీవితమంతా చవిటినేల. మొక్కలు, పూలు, పళ్ళుపరిమళాలులేవు. కొంతకాలం భర్త తెచ్చేజీతం చాలదని చిన్న చిన్న కోరికలుకూడా చంపుకుంది. అతను తన ఆదాయమెంతో సర్వీసు చేసినంత కాలం ఎప్పుడూ చెప్పలేదు. ఆమెకు గులాబ్‌జాం అంటే చాలా ఇష్టం అప్పటి రోజుల్లో దాని ధర చాలా తక్కువే. జీడిపప్పు మిఠాయి,గులాబ్‌జాంలాంటి తినుబండారాలు రోడ్డు మీంచి నడుస్తున్నప్పుడు అద్దాల బీరువాల దుకాణాల వైపు చూసేది. తినాలనే కోరిక రేగేది. ముఖం తిప్పుకునేది. ఈనాడు డబ్బున్నా ఆమె షుగరు పేషంట్.

చీరల విషయంలో కూడా అంతే. పది పదిహేనురూపాయల చీరకన్నా ఎక్కువ ఖరీదు చీర కొనటానికి ఆమెకు డబ్బు దెంగ. అప్పుతీర్చలేమని బట్టలు, కిరాణా అన్నీ దుకాణాలే...

ఓసారి బట్టలషాపువాడు పెద్దపెద్దపూలతో అందంగా ఉన్న చీరలు మడతలు విప్పి ఎవరో ఒంటి నిండా నగలతో దర్జాగా ఉన్న ఆమెకు చూపిస్తున్నాడు.

అడిగింది అనసూయ "చీర ఖరీదెంతండీ" అని.

అతను ముఖం చిరాగ్గా పెట్టి "మీరా చీర కొనలేరమ్మా"అన్నాడు అనసూయ ముచ్చటగా పట్టిచూస్తున్న చీరను లాక్కున్నట్టు తీసుకుంటూ–

బట్టల కొట్టుకు డబ్బు లివ్వమంటే భర్త బూతులు తిట్టేవాడు.

"ఇదా జీవితమంటే!?కాదు కాదు-అదృష్టవంతులుంటారు. తియ్యని జీవిత మనుభవిస్తారు."అనుకుంది అనసూయ "అమ్మ మనిషి కాదూ" అని.?! ●



తెలుగు సినిమా ఫీల్డునేలుతున్న ఇద్దర ముసలి హీరోలు ఓ సెట్‌మీద కలుసుకున్నారు.

"ఇప్పుడు మనిద్దరితోను నటిస్తోన్న ఆ కొత్తపిల్ల హీరోయిన్‌కి మంచి టాలెంట్ ఉన్న మాట నిజమేగాని-పాపం–ఏది చెడో, ఏది మంచో తెలుసుకోలేకపోతోంది' అన్నాడు ఓ హీరో

'అవునవును మనం ఆమెకు ఆ రెండూ నేర్పించటం మంచిదని నేననుకుంటున్నాను" అన్నాడు రెండో హీరో.

"సరే. అయితే నువ్వు మంచేమిటో నేర్పించు. చాలు"అన్నాడు మొదటి హీరో